# కొంగ్రొత్త మాసం

శేషాద్రి వాక్పటిమతో కోర్టులో తన ప్రావీణ్యాన్ని చూపి వకీలుగా తన వృత్తిలో ప్రసిద్ధి చెందాడు. కాని అతని జీవితంలో ఒక కటువైన సంఘటనతో జీవితంపై విరక్తి కల్గి ఇతర సహచరుల్లా డబ్బు పోగేసుకోవాలనే తపనకూడా అతనికి లేకపోయింది. తన వృత్తివలన తనకు సెలవారీ తృప్తికరమైన ఆదాయంలేకపోయినా, ఆయన ప్రతీ సెలా ఒక అనివార్యమైన చర్యవలన మానసిక వ్యధని అనుభవిస్తుంటాడు.

ప్రతి సెలా, మొదటిరోజున, ఆయన రెండు మని ఆర్డర్ ఫారాలు తీసుకుంటాడు. తన మానసిక భావాలు ఎలా ఉన్నా వాటిని కాస్త పక్కనపెట్టి, ఫారాల్ని తొందరగా నింపేసి, వాటికి సరిపడ్డ డబ్బుతో తన గుమాస్తాకి వాటి నివృత్తికి అందజేస్తాడు. తాను పంపే మని ఆర్డర్లలో ఒకటి తన ఇంటి యజమానుడికి ఇవ్వవలసిన సెలవారీ అద్దెకు సంభందించినది. ఇక రెండోది తన్నుంచి విడివడి వేరేగా ఉంటున్న తన పూర్వ భార్యకు తానీయవలసిన సెలవారీ మనోవర్తికి సంభందించినది. ఈ రెండు బాధ్యతలపట్ల శేషాద్రికి సమభావనే ఉండవచ్చునేమో, కాని అందులో కొట్టవచ్చేంత తేడా ఉంది. సెలవారీ అద్దె చెల్లించే విషయంలో తన బాధ్యత సెరవేరుస్తున్న భావన ఉండగా, రెండోదానివల్ల ఒక విధమైన సిగ్గుతో శేషాద్రి కృంగిపోతాడు. గత పది సంవత్సారలనుండి ఇంటి యజమానుడు పాతిక



రూపాయల అద్దెను పెంచకపోవడంవలన ఆయనకి శేషాద్రి కృతజ్ఞుడే. గత కొన్నేళ్ళుగా తన వ్యక్తిగత ఆదాయం పెరుగుతున్నాకూడా తన మొదటి భార్య మనోవర్తిలో మార్పు అడగనందుకు తను ఆమెను అభినందించని విషయాన్ని గమనించినట్టు లేడు. తన మొదటి భార్య కమల, తను రేడియోలో పాడుతూ, పిల్లలకి సంగీత బోధన చేస్తూ తన ఆదాయాన్ని పెంచుకుంటోందనే సంగతి శేషాద్రి చెవులకి ఎలాగో అందింది. తన మొదటి భార్య కమలకి ఇంకా మనోవర్తి చెల్లిస్తూండడానికి తను బాధ్యుడు కానని విజయవంతంగా శేషాద్రి వాదించగలడు. కాని కనీశం ఆ విషయంపై ఆలోచించడానికికూడా ఆయన సిద్ధంగా లేడు. ప్రస్తుత పరిస్తితిని మార్చాలనే ఉద్దేశ్యానికి కూడా అతను వ్యతిరేకే.

కమల తరచుగా ఆమె చిరునామాలో మార్పు తెలియజేసినప్పుడల్లా శేషాద్రి చిరాకుపడ్తూండేవాడు. ఇలా ఉంటుండగా ఒకరోజు ఆమె ఒక పెద్ద ఉత్తరం - నాలుగు పంక్తులలో - తన కృతజ్ఞత తెలుపుకుంటూ రాసింది. "గత నాలుగు సెలలనుండి సేను గమనిస్తూ వస్తున్నాను. కొత్త సెల ప్రారంభమౌతూనే గతి చెప్పకుండా మీరు మనిఆర్డర్ చేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒకప్పుడు కొంచెం అటూ ఇటూ ఐనాకూడా మీరు సెల మొదటిరోజునే డబ్బు పంపుతున్నారు. దయచేసి ఈ పద్ధతినే కొనసాగించమని నా అభ్యర్ధన. మీరు పంపేదే నా సెలవారి ఖర్చులకు ఎంతో ఉపచరిస్తున్నందుకు వాటి పైసే అదరణతో ఎదురుచూస్తుస్సాను." అది చదువుతూ శేషాద్రి ఆ కాయితాన్ని

చిత్రహింస చేసి చెత్తబుట్టలో పారేసాడు; కాని ఒకసారి చదివి మననం చేసుకున్న తరువాత అందులోని విషయాలను ఎలా మర్చిపోగలడు? 'ఆమె నిజంగా అభినందిస్తున్నట్లా లేక అది నిందాస్తుతియా?' అని తనలో తనే తర్కించుకున్నాడు. ఆ ఉత్తరం అంతర్యం అదే అని నిర్ణయించుకొని ఉగ్రుడైపోయాడు. 'నీ గురించి నేను ఆలోచించడం మొదలుపెట్టలేదే పెడసరవుదానా!' అని తనలో తనే గొణుక్కున్నాడు. 'మా ఇంటిగలాయిన పైఊరిలో ఉండడంవలన ఆయనకి అద్దె పంపుతున్న చేత్తోనే నీకుకూడా పారేస్తున్నాను. అంతే, మరేం లేదు.' కాని అలా అంటూ ఆమెకు ఉత్తరం మాత్రం రాయలేదు. అలాగకాని రాస్తే ఆమె గురించి తాను పట్టించుకున్నట్లుందని అతని భావన.

ఇంటి యజమాని దగ్గరనుంచి అతనికి ఒకరోజు ఒక ఉత్తరం వచ్చింది. "ఇన్ని సంవత్సరాలుగా మేం మీపట్ల చాలా ఉదారంగానే - ఇంటి అద్దె పెంచకుండా - వ్యవహరిస్తూ వస్తున్నాం. కాని మీరు ఇప్పుడు మీ అల్పబుద్ధిని చాటుకున్నారు. ఈ నెల అద్దె పంపుతున్నప్పుడు మనిఆర్డర్ కమిషను ఆరణాలు మినహాయించారు. మనిఆర్డర్ కమిషను బాధ్యత మీదే అన్న ప్రాధమిక విషయం మర్చిపోయినట్టున్నారు. అందువలన వచ్చే నెలనుండి ఇంటి అద్దె నలభై రూపాయలుగా నిర్ణయించడమైంది. మా ఇంటికి డెబ్బైయ్యో, ఎనభైయ్యో రావచ్చుగాని గత పది సంవత్సరాలుగా మీరు మా ఇంటిలో నివసిస్తున్నారనే విషయం గమనించి ఇప్పటికి నలభై రూపాయలుగా నిర్ణయిస్తున్నాం. కాబట్టి



ప్రతినెలా నలభై రూపాయలు అద్దె, ఎనిమిది అణాలు మనిఆర్డర్ కమిషను చెల్లించడానికి ఒప్పుకుంటే మీరు కొనసాగగలరు."

ఆ ఉత్తరం శేషాద్రిని విచారగ్రస్తుణ్ణి చేస్తూ కోపభరితుణ్ణికూడా చేసింది. గత ఇరవై నెలలుగా పంపుతున్నట్టే గత నెలలో కూడా అద్దె పంపినట్టు అతని మనస్సులో ఉంది. కాని నిజంగా ఏం జరిగింది? ఈ అసహ్యకరమైన ఉత్తరం ఏమిటి? కారణం ఏమయ్యుంటుంది?

పాత రికార్డులు చూసి ఏమైందో తెలుసుకుందామని ఆయన డ్రాయరునుంచి రికార్డులు తీసాడు. ఆ సారి మనిఆర్డర్ ఫారాలు తానే స్వయంగా నింపకుండా ఖాళీ ఫారాలని తన గుమాస్తాకి అందించేసాడు. ఇదంతా ఆ గుమాస్తా చేసిన పొరబాటే. సాధారణంగా కమలకి మనిఆర్డర్లో కమిషన్ మినహా డబ్బు పంపడం జరుగుతుంది. కాని ఈసారి ఇంటి యజమానికి పంపించినదాట్లో అలా జరిగిపోయింది. పూర్తి ఇరవైఐదు రూపాయలు కమలకి గుమస్తా పొరబాటున పంపించేసాడు.

శేషాద్రికి సంభంధించినంత వరకు ఇది సామాన్య పొరబాటే. అదిప్పుడు పెద్ద సమస్య అయి కూర్చుంది. ఐనాకూడా ఆయన గుమాస్తాన్ని తప్పుపెట్టలేదు. ఇంటి యజమానికి వ్యక్తిగతంగా ఒక ఉత్తరం రాసాడు. తన గుమాస్తా చిన్న పొరబాటు చేసాడనీ, ఆరణాలకోసం ఇంత మొరటైన ఉత్తరం రాసి తక్కువతనాన్ని వెల్లడించుకున్నది యజమానియే అని తెలియజేసాడు. యజమాని ఆపెంచిన అద్దెకు ధారాళంగా అంగీకరిస్తూ ఆ విధంగా తన దాతృత్వాన్ని సూచిస్తూ ఆపెంచిన అద్దెకూడా స్వల్పమే అని

రాసాడు. ఇప్పుడు అతనికి మానసికంగా మరో వ్యథ పట్టుకుంది: కొంపతీసి కమలగాని మనిఆర్డర్ కమిషను మినహాయించకుండా డబ్బు పంపించినందుకు తనకు కృతజ్ఞత తెలియజేస్తూ ఒక ఉత్తరంకాని రాసేస్తుందేమో అనే ఆవేదన పట్టుకుంది శేషాద్రికి.

ఆ చింత కొన్నాళ్ళవరకు వదల్లేదు. మూడు వారాలు పోతేగాని ఆయనకి మనశ్శాంతి చేకూరలేదు. 'ఆవిడ అలాగ రాయదుగాక రాయదు,' అని తనకు తానే సంభాళించుకున్నాడు. ఈ లోగా మళ్ళీ మరుసటి నెల ప్రారంభమైంది.

ఎప్పటిలాగానే తన చేత్తో మళ్ళీ రెండు మనిఆర్డర్ ఫారాలు అందుకున్నాడు. అద్దె నలభై రూపాయలు, మనిఆర్డర్ కమిషను ఎనిమిదణాలు. చిరునామాదారునికి ఒక సూచన రాసాడు: "శారదాలయంకి దీన్ని అద్దెగా స్వీకరించవలెను." తరువాత కమలకోసం మరో ఫారం అందుకొని రాయడానికి ఉపక్రమించాడు. కాని అంతలోనే ఆగిపోయాడు; ముందుకు సాగలేకపోయాడు.

ఆమెకు పంపే మొత్తంనుండి కమిషన్ మినహాయించాలా వద్దా?

మొన్ననే ఇంటి యజమానినుండివచ్చిన ఉత్తరానికి తనలో కలిగిన భావాలు ఒకసారి గుర్తుకు వచ్చాయి. ఆరణాలకోసం ఇంటి యజమాని అంత నీచంగా ప్రవర్తించి, అంత అసహ్యమైన ఉత్తరంకూడా రాసినందుకు శేషాద్రికి నిజంగానే పిచ్చెక్కపోలేదా? పైఊళ్ళో నివసించాలని ఇంటియజమానేకదా నిర్ణయించుకున్నది? నిజానికి మనిఆర్డర్ కమిషను అద్దెకున్నవాడి బాధ్యత కాదనికూడా



శేషాద్రి అనుకునేవాడు. ఇంతకూ అది ముష్టి ఆరణాల విషయం, కాని అదే తనకు ఇంటి యజమానిపట్ల ఉన్న గౌరవం ఊడ్చి పారేసింది.

కమల ఏమనుకుంటుంది?

న్యాయతగా నెలా నెలా కమలకి మనోవర్తిగా ఇరవైఐదు రూపాయలు 'పంపాలి'. (ఔను, దానికి మరో పర్యాయపదంగా 'ఇవ్వాలి' అని అనకూడదు.) అందువలన ఉభయపక్షాలు అంగికరించున్న ప్రకారం అవిడ పూర్తిగా ఇరవై ఐదు రూపాయలకి అర్హురాలేకదా? కావాలంటే శేషాద్రి చాలా కఠినంగానూ, నిష్కర్షగానూ ప్రవర్తించి, మనిఆర్డర్ కమిషను మినహాయించవచ్చు. కాని అది మంచి పనా?

'ఆమెను కించపరచినట్లు నీ దాతృత్వం చాటంచుకోవచ్చుకదా? ఆవిడ అహంకారంమీద దెబ్బ తీసినట్టు ప్రవర్తిస్తే ఎలాగుంటుంది?'

మనస్సు సుడిగుండంలో చిక్కుకుపోయినట్లుగా ఉంది అతనికి; ఊగులాటలో పడిపోయింది.

గుమాస్తాన్ని పిలిచి ఇలా చెప్పాడు: "ఈ సారి ఎటువంటి తప్పూ జరగడానికి వీలు లేదు, తెలిసిందా? ఇదిగో, నలభై రూపాయలకి ఒక మనిఆర్డరు. ఎనిమిదణాలు కమిషను. మరొకటి పాతిక రూపాయలకి. ఆరణాలు కమిషను. నీకు రొక్కం అరవై ఆరు రూపాయలు అందిస్తున్నాను. ఫారాలుకూడా నేనే నింపేసాను. పోస్టాఫీసు పని చూసుకొని నువ్వు మండుతున్న ఈ ఎండలో రెండణాలకి మంచి పానీయం త్రాగేయ్." గుమాస్తాన్ని పోస్టాఫీసుకి పంపించిన తరువాతనే మనస్సు అతనికి కాస్త కుదుటబడింది.

ఆఫీసు రూమ్ నుండి బయటకు వస్తూనే శేషాద్రి ముఖం చన్నీళ్ళతో కడుగ్గోడానికి పెరట్లోకి వెళ్ళాడు. ఆయన భార్య వైదేహి అక్కడ నిలబడి ఉంది. తన భర్త మనిఆర్డర్ల పని అప్పుడే పూర్తి చేసుకున్నాడని ఆమెకు తెలుసు.

అటువంటి సమయాల్లోనే వైదేహి తనలోని ఓర్మిని ప్రదర్శిస్తుంది. తాను రెండవ భార్యననే అప్రాధ్యత మనస్తత్వంలోనుంచి విడిచిపెట్టి జీవితం తనకు ప్రసాదించిన ఆనందం, ప్రత్యేక అవకాశాలని పూర్తిగా అనుభవంలోకి తెచ్చుకూంటూంది. నలుగురితోకలిసి జీవించడానికి అలవడి ఉన్నదేమో, ఏ ఎండకా గొడుగునుపట్టే' పద్ధతి బాగా అలవరించుకుంది. కొత్తనెల ప్రారంభానికి ముందు ఆమె ప్రవర్తనలో చిన్న మార్పు వస్తుంది. ఇతర సమయాల్లో మాత్రం అందరి స్త్రీలలాగే సినిమాకి వెళ్ళలేకపోనందుకు బాధపడడం, వీధిలోకి వచ్చిన పాలవాడిచ్చిన పాలు తృప్తికరంగా లేదనుకోవడం, వంటివాటికి చికాకు పడుతుంది. ఒక సారి నెల దొర్లిపోతూంటే, ఆమె ప్రతి విషయానికీ, అన్ని విషయాలకీ తప్పుపెట్టడం మానుకుంటుంది. హఠాత్తుగా నీటి ఆపుదల సంభవించినా ఏ కొంచెంకూడా తల్లడిల్లదు.

ఎప్పటిలాగే ఈ మధ్యాహ్నంపూటకూడా వైదేహి భర్తవైపు చూసి. చిరునవ్వుతో, "ఈ రోజు మసాలా గారెలు చేస్తున్నాను. ఇదిగో, మీతోబాటు స్నేహితులకి కూడా సరిపోయేట్టు ఒక చిన్న పాకెట్టు," అని చూపించింది.

తువాలుతో ముఖం తుడుచుకుంటూ శేషాద్రి కూడా నవ్వుతూ "సరే, మంచిది, మంచిది," అని అన్నాడు. ఆమెవంకనే చూస్తూ,



స్వచ్ఛమైన గొంతుకతో, "ఇదిగో చూడు, ఈ రోజు మొదలుకొని ఈ ఇంటి అద్దె నలభై రూపాయలు," అని అన్నాడు.

** ** **

వెనకటికి పండితుడెవడో చులకనగా అన్నాడట, 'భర్త భార్యకి మొదటి బిడ్డ,' అని. అదిగో, వైదేహి శేషాద్రిని సరిగ్గా అలాగే చూసుకుంటోంది. భర్తపట్ల ఆమెకు చాలా ప్రేమాభిమానం. అప్పటికే మానసికంగా కృంగిపోయి ఉన్న ఆయన హృదయాన్ని ఏ చిన్నవిషయమైనా మరింత ఉద్రేకపరచకుండా వైదేహి జాగ్రత్త పడుతోంది. నెల నెలా కమలకి శేషాద్రి పంపించే మని ఆర్డర్ ఫారాల్ని పరిశీలంచడంగాని కనీసం కన్నెత్తి చూడాలనికూడా ఆమె ఇష్టపడదు. శేషాద్రికి తన మొదటి భార్యపై ఏ మాత్రం అభిమానం ఉన్నదేమో అనే సంశయం వైదేహికి లేదు. మరి ఆ కారణంచేతనేకదా, అతను తన్ను పెళ్ళాడేడు? మొదటి భార్యకి ప్రతీ నెలా మనిఆర్డరు పంపినపేళ ఆయనికి ఆమె దుబరా ఖర్చుదారనీ, ఇంకా ఇతర లోపాలు కచ్చితంగా గుర్తుకొస్తుంటాయన్నదే వైదేహి గాఢ విశ్వాసం.

ఆ భార్య, తన భర్తను కోర్టుకి ఈడ్చినందువలనేకదా ఆవిడకి మనోవర్తి ఏర్పాడైంది? ఆ సమయంలో శేషాద్రి అప్పుడప్పుడే పైకొస్తూ తన కొత్త భార్యతో కొట్టమిడుతున్న ఒక చిన్న లాయరు. పాపం, అతను ఎంత మానసిక వ్యధ, దుఃఖం అనుభవంచాడు! ఒక స్థాయిలో

ఆ భార్యకు ఒకేసారి ఎంతో కొంత మొత్తం ముట్టజెప్పి వదిలించుకుంటే మానసిక ప్రశాంతం లభిస్తుందేవో అనికూడా యోచించాడు. అప్పట్లో అతని ఆదాయం అంతంత మాత్రమే. ఐనాసరే, అవసరమైతే అప్పుచేసైనా తొందరగా ఒక పరిహారం పొందాలనుకునేవాడు. వైదేహి కోర్టు కార్యక్రమాలను అవమానంతోనూ, బాధతోనూ గమనిస్తుంటే తనేం చేసేది లేక నిస్సహాయంగా శేషాద్రి లోలోనే మండిపడేవాడు. కాని కమల, ఆమె తల్లి ఒక్కవీసమైనా కదలలేదు. మనోవర్తి వాయిదాల పద్ధతిలోనే చెల్లించవలసిందని పట్టు బట్టారు. చివరికి ఆ విధంగానే కోర్టు తీర్మానించింది. ఇంటిరచ్చ ఆ విధంగా బట్టబయలవడంతో శేషాద్రి తన భార్య ఎదుట బావురుమన్నాడు.

ఆ రోజునే వైదేహి ఒక నిశ్చయానికి వచ్చేసింది. తన భర్తకు నెల నెలా మనిఆర్డర్ ఫారాలు సంతకం చెయ్యడంతప్ప వేరే గత్యంతరం లేదన్న విషయం ఆమె అర్థం చేసుకుంది. ఆఫారంమీద ఆయన రెండుచోట్ల కమల పేరు రాయాలి. ఒక యంత్రంలాగ, అనాలోచితంగా ఆ ఒడంబడిక ఆయన నెరవేరుస్తుండవలసిందే. ఒకప్పుడు కమల పేరును తలచుకోవలసివచ్చినప్పుడంతా ఆయన మనస్సు ఆ చేదు అనుభవాన్ని ఒకసారి నెమరవేసుకుంటూ ఉంటుందని వైదేహి తన మనస్సులో అనుకుంటేది. మరి తనెందుకు అవన్నీ పట్టించుకోవాలి? ఆ రోజునే ఆమె ఆ నిర్ణయం చేసుకుంది.

ఆ విచారకర సన్నివేశం దృశ్యా శేషాద్రి వైదేహిల మధ్య ఒక బంధం ఏర్పడింది. వైదేహిలో అనిశ్చిత భావం, భయంలాంటివి మాయమైపోయి భర్తపట్ల ప్రేమానురాగాలు మొలకెత్తాయి.



అవసరమైనప్పుడు లాలనతో, వైదేహి ఆయనలో ధైర్యం నూరిపోసేది. శేషాద్రికూడా వైదేహిపట్ల గౌరవం, ఆదరణ చూపేవాడు.

కవచంలాగ పని చేసిన విచారంనుండి ఉద్భవించిన, ఒకరిపట్ల ఒకరి ప్రేమ పెంపొందుతూవచ్చింది. వైదేహి కడుపు పండే సూచనలు కానవచ్చాయేకాని, కాని అదేం ఖర్మమో వైదేహి గర్భంలో పిండం తొమ్మిది నెలలుకూడా నిండేదికాదు. చిట్టచివరికి జీవంలేని పిండం బయటపడుతుండేది. అలా ప్రతి కాన్పు వైదేహికి ప్రాణసంకటంగా మిగిలేది. శేషాద్రితో కమల చాలా కొంతకాలమే కాపురం చేసింది. ఆమె నడవడిలో ఎప్పుడూ ఒక ఠీవి, పటాటోపంతో తన తల్లిగారి పోలికగా కనిపించేది. అత్తగారికి దూరంగా పెరుగుతూ చివరికి ఆమె ఇతరులనుండి ఒదిగి తన తల్లితోనే కాలం గడపడానికి నిశ్చయం చేసుకుంది. ఆమె అందంకి చెప్పుకోదగ్గదే; కాని ఆమె చూపులు స్నేహితులెవరినీ ఆకర్షించలేదు.

ఇప్పుడు ఆ తల్లి లేదు. ప్రేమాభినంతో ముంచెత్తిన తల్లి కూతురు జీవితాన్ని నట్టేడముంచి పోయింది. కాని చింత చచ్చినా పిలుపు చావనట్లు ఆమె పెంపకం ఛాయలు ఇంకా వదిలిపెట్టలేదు. ఆ తల్లి ప్రభావంవల్ల కాకపోతే కమలకి ఇప్పటిగతి పట్టిఉండేదికాదు. అలాగే పాపం, వైదేహికి రెండో భార్య అయే గతి పట్టిఉండేదికాదు.

అప్పుడప్పుడు పాపం శేషాద్రి ఏదో తప్పు చేసినట్టు బాధ పడ్డాండేవాడు. కాని దానికి అతను బాధ్యుడా? ఒక సమస్యని పరీక్షించి అందులో న్యాయం ఎటువైపు ఉందో తెలుసుకోగలిగే న్యాయవాద వృత్తికదా తనది? తన జీవితంలో వైదేహి నిర్వహించిన

స్థిరమైన పాత్రవలనేకదా తన మనస్సులోని ఊగీసలాట మనస్త్వత్తాన్ని అధిగమించి మానసిక ప్రశాంతం పొందగల్గుతున్నాడు? జీవితం జీవించడానికే అన్న వైదేహి సిద్ధాంతంతో శేషాద్రి ఏకీభవిస్తాడు. అందువలన వైదేహి స్తానిక మహిళా సమాజంలో సభ్యురాలుగా పోషించే పాత్రను ప్రోత్సాహిస్తాడు. ఏ విధమైన న్యూనతభావం లేకుండా, తన కార్యక్రమాల్లో ఇమిడియున్న ఆనందోత్సాహలను వైదేహి తన వ్యక్తిగత జీవితంలోనూ, బహిరంగ జీవితంలోనూ సంపూర్ణమైన ఆనందంతో అనుభవిస్తోంది. ఆడదానికి అంతకన్న కావలసినదేమిటి?

వైదేహి ఎవరో చెప్పగా విన్నది, కమల గత ఏడెనిమిదేళ్ళలో చాలా చోట్లకు మారినట్లు. ఆమె చిరునామాలోని మార్పులు తన భర్త గమనిస్తున్నాడా అనికాని ఆమె అలా మారుతూ ఉండడానికి గల కారణాలేమిటని అతను భావిస్తున్నాడా అనికాని తెలుసుకోడానికి వైదేహి ఎప్పుడూ ప్రయత్నించలేదు. కమలకి పంపే మనోవర్తిలో కమిషన్ ఆరణాలు మినహా ఇస్తున్న సంగతికాని, దరిమిలాను అది కుదిరించిన విషయంగాని ఆమె తెలుసుకోలేదు.

కమల చివరికి మద్రాసులో సంగీత మాస్టరుగా తరలిపోతున్న విషయాన్ని శేషాద్రి, వైదేహి ఇద్దరూ సుమారుగా ఒకసారి తెలుసుకోగలిగేరు. తన చిరునామాలో మార్పుని కమల శేషాద్రికికి విధేయంగానే తెలియజేసింది. తరువుగా వ్యవహార రీతిగా మద్రాసు వెళ్తూన్న శేషాద్రికి ఈ వార్త ఇబ్బంది పెట్టింది. ఒకవేళ ప్రమాదవసత్తుగాకాని తను కమలని తారసిల్లవలసివస్తూందేమో అని



ఆయన భయపడ్డాడు. అంతలోనే మళ్ళీ తనను తానే సంభాలంచుకున్నాడు: ఒకవేళ అటువంటి పరిస్థితి కనుక ఎదురైతే ఆమెను తను చూసీచూడనట్టు తప్పించుకుపోతే సరిపోతుందిలే అని అనుకున్నాడు.

ఈ వార్త వైదేహికి మహిళా సమాజంలో ఒక అమ్మాయి మూలంగా తెలిసింది. "మద్రాసులో మా చెల్లెలికి సంగీతం, హిందీ నేర్పించడానికి ఎవరో కమలాదేవి అనే ఆవిడ కొత్తగా చేరుకుంది," అని అంటూ ఆమె ఇంకా చెప్పడం మొదలుపెట్టింది. "ఆమె పేరు కమలట. చక్కని గాయకురాలట. ఆమెను మనం ఎలాగైనా మన సమాజంకి ఆహ్వానించి కచేరీ పెట్టించాలి." అంతేకాక ఆ కమలాదేవిగురించి మరికొన్ని సంగతులు - అల్లిబిల్లి కబుర్లు -కూడా ఆమె చెప్పసాగింది. ఆమెకు దగ్గర్లో కూర్చున్న మరో వనిత కళ్ళు గుండ్రంగా తిప్పుతూ ఆమెను హెచ్చరిస్తూ, "చాలు, చాల్లే అమ్మా," అంటూ ఆమె నోరు మూయబోయింది. ఆ కమలాదేవి ఎవరో. మహిళా సమాజంలో అందరికి ఆమె పరిచయస్తురాలులాగ ఉందని వైదేహి వెంటనే గుర్తించింది. సమాజం కార్యదర్శిని చేరుకొని సంభాషించడం మొదలుబెట్టింది.

"ఈ కమలాదేవి పాట వినాలని నాకు కుతూహలంగా ఉంది," అని వైదేహి మొదలుపెట్టింది "మన మండళిలో ఆవిడ కచేరీ ఏర్పాటు చేద్దాం." వైదేహి సాహసంచూసి కార్యదర్శికి దిగ్భ్రమ కలిగింది. "అలా చెయ్యడం మంచిది కాదనుకంటాను. మీరు బాధపడవలసివచ్చు," అని మందలించింది. కాని వైదేహి పట్టువిడవలేని కారణాన్న కమలకి

ఆహ్వానం వెళ్ళింది. కమల మళ్ళీ అ విషయమై కమలాదేవి చిరునామాకోసం ఎటువంటి ప్రస్తావన చెయ్యకుండానే, శేషాద్రి పంపుతూ ఉన్న మనోవర్తి విషయంలో రాజీ పడకుండానే ఒక అద్భుతం జరిగిపోయింది. కాని చివరికి సమాజం ఆహ్వానం కమల స్వీకరించలేదు. "బహిరంగ వేదికలమీద కచేరీలు చెయ్యడం నాకు సమ్మతంకాదు," అని అంటూ మర్యాదపూర్వకంగా ఆహ్వానం త్రోసిపుచ్చింది. "ప్రాథమికంగా వేదికమీద కచేరీలు చేసే ఉద్దేశ్యం నాకు లేదు. యువతలని ప్రోత్సాహపరిచే ప్రయత్నంతో ప్రస్తుతం నాకు సంతృప్తికరంగా ఉంది. నన్ను మన్నించండి," అంటూ బదులిచ్చింది. అ ఉత్తరం చదివి వైదేహి ఉబ్బితబ్బిపోయింది. తన భర్తతో ఆ విషయం పంచుకోవాలనుకుందేగాని ఆమె నోట ఏ మాటా పెగల్లేదు.

అయినా ఆ వార్త శేషాద్రి చెవులకి అందింది. ఒకవేళ కమల కచేరీ కనుక ఏర్పాటైవుంటే ఇప్పటికీ సమాధానం ఒక చిన్న ప్రశ్నే: సమాజం సభ్యులు ఆ కచేరీని ఓహో అనగలిగేవారా? లేక చీదరించుకొని ఉండేవారా? ఐనా కమల రాసిన విషయం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమై కూర్చుంది. సభ్యులు ఎవరికివారే ఇదే విషయంపై చర్చించుకోవడమే కాకుండా దానికి చాలా ప్రచారం కల్పించారు. అది విని మొదట శేషాద్రికూడా ఒకింత ఆశ్చర్యపడిపోయాడు. 'ఏమిటబ్బా ఇది? నిజంగా కమల రాసి ఉంటుందా ఈ ఉత్తరం?' అని అతను తనలో అనుకున్నాడు. ఒకవేళ ఎప్పుడైనా ప్రమాదవశాత్తూ ఆమెను కలుసుకున్నప్పుడు నిజంగానే



కమలలో చెప్పుకోతగ్గిన మార్పు కలిగిందా అని కనుక్కోవాలి అని ఆయన నిర్ణయించాడు.

త్వరలోనే ఆ అభిప్రాయానికి కొంత కదలిక కలిగింది. వ్యవహారరీత్యా అతని మద్రాసు ప్రయాణం, నాలుగు రోజులు అక్కడే గడపవలసివచ్చింది. ఆ ప్రయాణంలోనే కొత్త మాసం ప్రారంభమైంది.

స్థానిక పోస్టాఫీసులో శేషాద్రి రెండు మనియార్డర్ ఫారాలు అందుకున్నాడేకాని కలం కదల్లేదు. ఇంటి యజమానిని చూసి నిజంగా చాలా రోజులయింది. ఈసారి అద్దె తనే ఆయనికి స్వయంగా ఎందుకు అందజేయకూడదు? కమల విషయంలోకూడా అలాగే చెయ్యొచ్చునుకదా? ఒక సారి, కేవలం ఒకే సారి. దానికెంత నమయం పట్టుంది?

పట్టణం చేరిన మొదటిరోజే తన ఒక కక్షీదారుని కారులో కమల ఉంటున్న వీధిగుండానే వెళ్ళాడు. తనతో రెండేళ్ళు కాపురం చేసిన కమలని గుర్తు చేసుకున్నాడు. ఇప్పుడామె ఆవీధిలోనే ఏదో ఒక ఇంట్లో నివసిస్తోంది. దుమ్మలగొండి ఒంటినుండి వెలువడే భరించలేని దుర్వాసనలాగ ఒక దీర్ఘ నిట్టూర్పు విడిచి అతను చింతాక్రంతుడైపోయాడు.

పట్టణంలో ఎప్పుడూ రిక్షా ఎక్కడం ఎరగడు శేషాద్రి. వ్యాపారరీత్యా వచ్చినప్పుడెల్లా టాక్సీలోనే తిరుగుతాడు. కాని ఇప్పుడు ఒక రిక్షా కుదుర్చుకున్నాడు. ముందు కమలని కలుసుకొని డబ్బిచ్చేసి, మనోభారం తీర్చుకున్నతరువాతనే ఇంటి యజమానిని కలవాలి అని నిశ్చయించాడు.

కమల నివసించే వీధిలోకి ప్రవేశిస్తుండగా అతనికి ఒక విధమైన గగుర్పాటు కలిగింది. అధైర్యపడుతున్నందుకు తనని తానే నిందించుకున్నాడు. ఒకసారి కమల చిరునామా గుర్తించుకొని వెంటనే అక్కడ చేరుకున్నాడు, కాని ఆ చుట్టుపట్ల జనసంచారం కనబడలేదు. వెనకకు వెళ్ళిపోతేనో? కాని చివరి క్షణంలో విరమించుకో దలుచుకోలేదు. రిక్షా దిగాడు. ఒక భవనం ముందు - అందులో విడి విడి గృహాలున్నాయి - నిలిచున్నట్లుగా గ్రహించాడు. ఒక క్షణం ఏమీ పాలుపోలేదు. ఇంతలో చేతిలో ఒక బజారుసంచితో ఆ భవంతినుంచి బయటకు వస్తున్న ఒక చిన్నవాడిని గమనించాడు. ఆ అబ్బాయిని ఆపి అడిగాడు. "ఓ, కమలాదేవిగారా? అని అడిగి, "అదిగో మీరు లోపలికి నేరుగా వెళ్ళండి. ఆ చివరి గదే,"[1] అని అన్నాడు.

'చివరి గదా? చివరికి చెంపదెబ్బా? నాకు బాగా కావలసిందే ఇది - వైదేహికి చెప్పకుండా వచ్చినందుకు.' ఎవరో తనని అదేపనిగా చెంపలో వాయింటుతున్నట్లనిపించింది శేషాద్రికి. ఇంటిలోకి వెళ్ళాలనిపించలేదు; ఆ అబ్బాయిని మళ్ళీ ఆపి "కమలాదేవికి ఇది అందించగలవా?" అని అడిగాడు.

[1] ఇక్కడ ఆ చిన్నవాడు 'గది' అన్న పదానికి వాడిన తమిళ పదం 'అరై'కి రెండర్థాలు - గది, చెంపదెబ్బ - ఉండడంవలన ఇక్కడ శేషాద్రి ఆ రెండో పదాన్నే అర్థం చేసుకున్నాడని రచయిత్రి చూపే చమత్కారం



"మీరు కాదంటే తప్పదు. అదేదో తొందరగా ఇవ్వండి. నేను సమయానికి ఈ సరుకులు అందించకపోతే ఆవిడ నన్ను తిడతారు," అన్నాడు అబ్బాయి.

శేషాద్రి తన తోలు సంచి తెరిచి కమలకి ఇవ్వవలసిన కవరు తీస్తుండగా, "బాబూ, నువ్వు ఇంకా ఇక్కడే ఉన్నావా?" అంటూ ఒక కంఠస్వరం వినిపించింది: "నువ్వు కనిపించావు, నాకదే చాలు; నాకొక పావు కిలో టమోటాలు తెచ్చిపెట్టు నాయనా!"

ఆ ధ్వని వచ్చినవైపు శేషాద్రి తిరిగి చూసాడు.

అది కమల గొంతుకే!

"అదిగో, ఆవిడే వచ్చేసారు. అదేదో మీరే స్వయంగా ఆవిడకు అందజేయవచ్చు . . . మీకు పావుకిలో టమోటాలు కావాలా? . . . సరేలండి," అని అంటూ అబ్బాయి తూరీగలాగ పరుగులెత్తాడు.

"లోపలికి రండి," అని కమల శేషాద్రిని ఆహ్వానించింది, మూతి బిగుంచుకొని.

"నేను ఇంటి అద్దె అందచెయ్యాలని వచ్చాను, . . ." అని శేషాద్రి గొణుక్కున్నాడు.

"ఇంటి అద్దె?" అని కమల ధైర్యంచేసి అడిగింది.

"అంటే . . . మరేం లేదు, . . . " అంటూ ఆలోచిస్తూ శేషాద్రి చెప్పుకుపోతున్నాడు: "నీకివ్వవలసిన మొత్తంకూడా తెచ్చాను . . ."

అతను కమలకు ఇవ్వవలసిన కవరు కోసం ఒంగొని తీస్తుండగా, "ఎండలో ఎందుకు అలా నిలబడిపోయారు? దయచేసి లోపలికి రండి," అని కమల అనడంతో ఆమెను వెనుబడ్డాడు.

ఆ మొత్తం కట్టడంలో ఏడో ఎనిమిదో ఇళ్ళుమాత్రమే ఉన్నాయి. ఇద్దరూ ఆ చిన్న ఇళ్ళ సముదాయంలోని ఇరుకైన కాలిబాటలో - ఆ చిట్టచివరన ఉన్న కమల ఇంటివరకూ - నడిచారు. కమల ఇంటి ముఖద్వారాన్న ఒక అందమైన తెర వేలాడుతోంది. లోపలికి వెళ్ళగానే కమల ఆయనికొక కుర్చీ చూపించి తాను కొంత దూరంలో నిలబడింది.

ముందుగా ఎవరు ప్రస్తావన ప్రారంభించాలి? దేనిగురించి?

"ఇవాళ ఇంకా నెల మొదటిరోజే; ఇంకా బాగా తెల్లవారలేదుకూడాను," అంటూ కమల కృత్రిమగా ఒక నవ్వు నవ్వింది. ఆమె ముఖచాయలో పాలిపోయిన రంగు, లోతుకుపోయిన ఆ కన్నులు, పేలవమైన ఆ నవ్వు చూస్తుంటే శేషాద్రికి కొట్టొచ్చినట్లుగా కనిపించాయి. తన జీవితాన్నితనే చేజేతుల నాశనం చేసుకున్నందుకు ఆమె తనను తానే నిందించుకుంటూందా? పరిమళభరితమైన సువాసన నిండిన జీవితాన్ని దుర్గంధభయిష్టం చేసుకున్నది ఎవరు?

"నిన్ను చూడాలనిపించింది, అందుకే వచ్చాను," అన్నాడు శేషాద్రి ఎటువంటి తొట్రుబాటు లేకుండా. డబ్బుతో ఉన్న కవరుని కమల చేతికి అందించాడు. దాన్ని ఆమె గౌరవంగా అలమారీలో పదిలపరిచింది. అందులో ఎంత ఉందో ఆమె లెక్కపెట్టలేదు. ఆయన ఎదుట లెక్క పెడ్తుందా?

"ఈ మధ్య నాకు కొంచెం ఆదాయం వస్తోంది. అందువలన ఈ పంపకాలు ఆపుచెయ్యమని మీకు రాద్దామా అనికూడా



అనుకుంటున్నాను," అన్నది కమల. "కాని ఎందుచేతనో అలా రాయలేకపోయాను."

*"ఎందుకో రాయలేకపోయాను."*

ఆ మాటలు ఎంత నిష్కపటంగా, నిర్ణయంగా చెప్తోంది! అదే ఆమె గొప్పతనం; గతించిన స్వర్ణయుగంలో ఆమె మాటలూ, ప్రశ్నలూ ఒక గట్టి లాయరు ఏదైనా కేసులో మాట్లాడే తీరున కనిపించాయి. అసలు సమస్య అంతటికీ మొదలు అక్కడే ప్రారంభమైంది.

ఒక క్షణం శేషాద్రి కన్ను రెప్పవేయకుండా ఆమెను చూసాడు. 'మునపటికన్న నా ఆదాయంకూడా బాగానే పెరిగింది,' అని చెప్పదలచుకున్నాడు; కాని నోరు పెగల్లేదు.

"నా అంతట నేనే మీకు రాయాలనుకుంటేదాన్ని," అన్నది కమల. "ఒక లాయరుగా మిమ్మల్ని మా ఇంటికి ఆహ్వానించాలనుకున్నాను."

'అలా అని ఎన్నిసార్లు అనుకొని ఉంటావు?' అని అడగాలని నాలికచివరివరకూ వచ్చింది శేషాద్రికి; కాని నోరు పెగల్లేదు.

"ఒక ముఖ్యమైన విషయంలో నాకు మీ సలహా కావాలి. అది మా ఊళ్ళో ఉన్న ఒక ఇల్లు గురించి."

వృత్తిరీత్యా సలహా కావాలనేసరికి శేషాద్రి మాటతీరులో మార్పు చోటుచేసుకుంది.

కొత్తగా వచ్చిన కక్షీదారుడుతో మాట్లాడేవిధంగా చాలా ఉత్సాహంతో, "అదేమిటి, వివరంగా చెప్పు," అని అడిగాడు. కాని మళ్ళీ అంతలోనే తనని తనే నిభాయించుకొని, సర్వసాధారణంగా

ముక్కు, మొహం తెలియనివారిని, పెద్దలని మర్యాదపూర్వకంగా అడుగుతున్నట్లు, మామూలుగానే ప్రస్తావించాడు.

"చెప్పు, చెప్పు, అదేమిటి చెప్పు. నేను చూసుకుంటాను. పూర్తి వివరాలు ఇవ్వచ్చుకదా?"

ఆయన వంక ఒకసారి విస్తుబోయి చూసింది కమల. అలమారినుంచి ఒక కవరు తీసి ఆయనముందు టీపాయిమీద ఉంచింది.

అదురుగొట్టే బాషలో రాసిన ఆ ఉత్తరం శేషాద్రి చదువుతుండగా కమల నెమ్మదిగా మరోగదిలోనికి తప్పుకుంది. ఆ పక్క గదిలోనుంచి గ్లాసులు, కప్పులు చప్పుడు వినిపించడంతో శేషాద్రి తలెత్తి చూసాడు. అప్పుడే అతను తన చుట్టుపక్కలు గమనించాడు. ఆ గదిలో ప్రతీ వస్తువు చాలా నేర్పుతో ఎన్నికబడి అమర్చి ఉన్నట్లు కనిపించింది. ఒకమూల ఒక తంబూరా - అవును, అది తంబూరావే, వీణ కాదు, (దానికి రెండుపక్కలా బుబ్బలు లేవు మరి) - గోడకి ఒక ముసుకుతో చారబెట్టి ఉంది. ఎక్కడైనా - ఏ పుస్తకంలోనైనా - కమల-శేషాద్రి అని ఆమె రాసివుంటుందేమో అని శేషాద్రి కాస్త విస్మయం చెందాడు.

పక్కగదిలోనుంచి శబ్దం రాగానే శేషాద్రి దృష్టి మళ్ళీ ఉత్తరంలో పడింది. ఇంతలో చేతిలో కోకో పట్టుకొంని కమల ప్రత్యక్షమైంది.

"ఏమిటది?"

"డ్రింక్, ఒక కప్పు పుచ్చుకుంటారా?"

"వొద్దు," అని చెప్పలేకపోయాడు శేషాద్రి. మెల్లగా, కొంచెం కొంచెంగా కోకో త్రాగసాగాడు.



"మీ ఊళ్ళో ఉన్న ఇంటిని గురించిన విషయం చదివాను. అది మీ అమ్మకి చెందినది, కాబట్టి నీకే రావాలి. అందుకు ఎవరూ అడ్డు రాలేరు . . . ఇంక నేను వెళ్తాను, మళ్ళీ నిన్ను కలుసుకుంటాను."

శేషాద్రి కుర్చీనుండి లేచాడు. కమల గుమ్మంవరకూ వచ్చి సాగనంపింది.

"ఏ మాటా చెప్పకుండా మాయమైపోయావు బాబూ," అన్నాడు రిక్షావాడు, బయటకు వస్తున్న శేషాద్రిని చూసి.

"ఇంకొక ఇంటికి వెళ్ళాలయ్యా," అని అంటూ శేషాద్రి రిక్షాలో చదికిలబడ్డాడు. "నమస్తే," అంటూ కమల రెండు చేతులూ జోడించింది. శేషాద్రి అదే విధంగా బదులిచ్చాడు.

రిక్షా ఆ వీధిమలుపు తిరుగుతుండగా, కమల ఇంకా వరండాలో నిల్చుని ఉండడం గమనించాడు శేషాద్రి. అంతలోనే ఆయనలో తళుకుమని ఒక మిశ్రవభావం తలెత్తింది. క్షమార్హంకాని ఒక పెద్ద పాపం చేసిన బాధ పట్టుకుంది. కాని, మళ్ళీ అంతలోనే అసాధ్యమైన ఒక పని చేసినందుకు అతను ఒకింత గర్వపడ్డాడు. వైదేహిని గుర్తుచేసుకున్నాడు. ఆమెకు ద్రోహం చేస్తున్నాడా? ఆ ఆలోచనే అతన్ని ఒకంత చకితుణ్ణి చేసింది. అదెలా ద్రోహమౌతుంది? ఇంతకీ కమల ఎవరు? ఆమె ఇంకొకరిని పెళ్ళాడిందా? లేదే; మరలాంటప్పుడు ఎవరైనా తనని ఎలాగ నమ్మకద్రోహిగా నిందిచగలరు? కమల తనతో రెండు సంవత్సరాలు కాపురం చేసిఉండలేదా?

'కమల! . . . వైదేహీ!'

చామన ఛాయ. పెద్ద నల్ల కళ్లు. ఉంగరాల జుత్తుతో వైదేహి, తన రెండవ భార్య! చాకలెట్ రంగు ఉంగరాల జుత్తు, చక్కని మేనిఛాయతో తన మొదటి భార్య కమల!

ఇద్దరూ తన భార్యలే. ఇద్దరుతోనూ కలిసి తను జీవించలేడా? చట్టం బహుభార్యత్వం అంగీకరించదా? తను ఒక లాయరు, మరి తనకి చట్టంలోని మెళుకువలు తెలియవా?

ఇంటియజమానికి ఇవ్వాలని తన తోలు సంచిని తెరిచినప్పుడే శేషాద్రికి జరిగిన పొరబాటు తెలిసింది. ఒకరికి ఇవ్వవలసిన కవరు ఇంకొకరికి! తనలో తానే నవ్వుకున్నాడు. నలభై రూపాయల కవరు కమలకి వెళ్ళింది. మరొక కవరునుంచి పదిహేను రూపాయలు తీసాడు. యజమాని కవరులోని పాతిక రూపాయలకి జోడించి ఇంటి యజమానికి అందజేసాడు.

"ఏమండీ, ఈ నెలవారీ చెల్లింపులకి ఒక చెల్లింపు పెట్టకూడదా?" అని అడిగాడు ఇంటియజమాని. "నేను ఈ బరువు వొదిలేసుకోవాలి అనుకుంటున్నాను; తూచా ఇల్లు అమ్మెయ్యాలనుకుంటున్నాను. అదేదో, మీరే కొనుక్కోకూడదూ?"

"నన్నుకొంచెం ఆలోచించుకోనివ్వండి," అన్నాడు శేషాద్రి చిరునవ్వుతో. ఉన్న ఊళ్ళోనే తనెందుకు ఇల్లు కొనాలి? కొన్నిరోజులుగానే మకాం మద్రాసుకు మార్చేద్దామా అని ఆలోచిస్తున్నాడతను.

** ** **



గత కొన్ని నెలలుగా కమల సంతకాలతోటి మనియార్డరు రసీదులు రాని విషయాన్ని వైదేహి గమనించింది. ఏమైంటుంది? ఏమి కారణం? తన భర్త మనోవర్తి పంపడం మానేసాడా? ఆవడేమో కొత్త సమస్యలు సృష్టించిందా?

తన భర్తని అడగడానికి ఆమె సంశయించింది. ఇటీవల ఆయనకి వృత్తిలో ఒత్తిడి ఎక్కువగా ఉంది; అటువంటప్పుడు ఆ రెండో ఆడదాన్నిగురించి ఆయన్నెలా అడగ్గలదు? ఇంటిదగ్గర శేషాద్రి చాలా మనశ్శాంతితో తెరిపిగా కనిపిస్తున్నాడు. అలాంటి మనిషిని తన ప్రశ్నలతో తానెలా తారుమారు చెయ్యగలదు?

చివరికి ఆమె గుమాస్తాన్ని అడిగింది. అతను చెప్పాడు: "మీకు గుర్తుందికదా? అయ్యగారు కమలాదేవి అనే ఆమెకు ప్రతినెలా మనియార్డరు పంపుతుండేవారు. ఆమెకేదో వ్యాజ్యంలో చికాకు ఏర్పడింది. అయ్యగారు ఆ సమస్య ఆమెకు అనుకూలంగా తీర్మానమయ్యేట్టుగా సహకరించారు. ఒకవేళ ఆమెకు నెలవారీ రావలసిన సొమ్ము అయ్యగారికి ఆవిడ ఇవ్వవలసిన ఫీజుకింద ఏర్పాటు చేసుకొని ఉంటారు." ఆ వివరణ వైదేహిని ఒకింత ఆశ్చర్యపరచింది. కాని గుమాస్తాకి అంతకన్నా ఏ వివరాలు తెలియలేదు.

తెలుసుకున్న ఈ వివరాలతోనే సతమతమౌతున్న వైదేహికి ఇంకొక రభస తెలియవచ్చి ఇంకా కొంచెం వేదనకి కారణమైంది. తన పక్కవీధిలో తనకు తెలిసిన ఒక ఆమె మద్రాసులో కమల నిర్వహిస్తున్న హిందీ టీచరు ఉద్యోగంలో చేరడానికి మద్రాసు

వెళ్ళబోతున్నదని వైదేహికి తెలిసింది. కమల ముందుగా ఆరోగ్య కారణాలవలన నాలుగు నెలలు శెలవుమీద వెళ్ళాలనుకుంది; కాని ఇప్పుడు మనసు మార్చుకొని అ ఉద్యోగాన్ని ఏకంగా రాజీనామా చేసేసిందట. 'ఆరోగ్యరీత్యా' అనబడే ఈ హఠాత్తు కారణం ఏమైంటుందని అనేక ఊహలకు దారితీసింది.

'కమల ఏదైనా తగనిపని చేసిఉండవచ్చా?' అని వైదేహి ఆశ్చర్యపోయింది. తన భర్త హఠాత్తుగా మనోవర్తి పంపించడం మానివేయడానికి బహూశా అది ఒక కారణమై ఉంటుందా? శేషాద్రి లోలోపనే అవమాన భారంతో కృంగిపోతున్నాడా? తన భర్తతో దీనిగురంచి నిష్కకపటంగా మాట్లాడి తేల్చుకోవలసిందే అని వైదేహి దృఢంగా నిర్ణయించుకుంది. అప్పుడే తమ భార్యాభర్తలు మానసీక ఆందోళనలనుండి బైటబడి నిస్చింతగా బ్రతగగలరు అని వైదేహి నమ్మింది. క్రమేపీ ఆమె ప్రశాంతం కోల్పోతోంది; ఏమీ ఆలోచించలేకపోతోంది. "సంతానం కలిగితే ఇక జీవితంలో దేనిగురించికూడా పట్టించుకోం; భగవంతుడు మమ్మల్ని పరీక్షుస్తున్నాడు. సంతానం కోసం మేము సతతం ప్రార్ధిస్తూనే ఉన్నాం," అనుకుంది ఆమె తనలో తానే. "విడ్డూరం ఏమిటంటే ఇప్పుడు ఈ ఇంట్లోకి ఒక అవాంచిత జీవి రాబోతుంది. అదికూడా కమలకి మరి కొంచెం అవమానం గురి చేస్తుంది". వైదేహి విచారంతో కృంగిపోయింది.



ఆమర్నాడు మద్రాసునుంచి తిరిగివచ్చిన శేషాద్రి బడలికతో పూర్తిగా అలసిపోయినట్టు కనిపించాడు; స్నానంతరం భోజనం కానిచ్చాడు. ఆయనేదో దీర్ఘాలోచనలో పడ్డాడు.

ఉదయాన్నే ఏదో పనిమీద అతను బయటకు వెళ్ళాడు. వైదేహి ఆయన దగ్గరికి చేరే సమయానికి ఆయన మధ్య హాలులో కూర్చుని ఉన్నాడు. ఒక కాగితం అందించేముందు ఆమె ముఖంలో ముఖంపెట్టి తీక్ష్ణంగా చూడసాగాడు.

"లేడీడాక్టరు ఇచ్చినదేనా ఈ రిపోర్టు?" అని అడిగింది ఆయన భార్య, అది చదువుతూనే. దాన్ని అవగాహన చేసుకొని జీర్ణించుకోవడంముందు దాన్ని పదే పదే చదివింది; పూర్తిగా అదిరిపడిపోయింది. "ఇది నిజమేనా?" కొన్ని సంవత్సరాలక్రితం తనకు గర్భస్త్రావం జరిగినప్పుడు ఆ లేడీడాక్టరు ఆపరేషను చేసిన విషయం తనకు గుర్తుంది. కాని ఆ సమయంలో వైదేహి మళ్ళీ ఎప్పటికీ గర్భం ధరించే అవకాశంలేదన్న సంగతి ఆమె కుండబద్దగొట్టినట్లు చెప్పి ఉండలేదు. కాని ఆ తరువాత శేషాద్రి తన భార్యను ఇంటికి తీసుకురావడానికి హాస్పిటలుకి వెళ్ళినప్పుడు అదే విషయాన్ని లేడీడాక్టరు రాతమూలంగా తన భర్తకు తెలియజేసి ఉంది.

ఆ కాగితాన్ని శేషాద్రి చాలా భద్రంగా అట్టిపెట్టి ఉన్నాడు. "ఈ సంగతి ఇన్ని సంవత్సరాలు ఎందుకు దాచిపెట్టి ఉంచారు?" అని వైదేహి అతన్ని ప్రశ్నించింది. "అదెందుకు ఇప్పుడు చెప్తున్నారు?"

" వైదేహీ, నీ మనసు నొప్పించకూడదనుకున్నాను . . . కాని ఇప్పుడు ఒక కొత్త ఒత్తిడి ఎదురైంది."

"ఒత్తిడా? మీరేమంటున్నారు? నాకు ఒక సామెత గుర్తుంది. ఒకసారి చేజారితే ముమ్మాట్లు చెయ్యి జారుతుందంటారు. మళ్ళీ పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నారా?"

"ఇప్పటికే ఉన్న సమస్యలు చాలకనా వైదేహీ?" అన్నాడు శేషాద్రి నిస్సారంగా నవ్వుతూ.

"ఇదిగో చూడు వైదేహీ. నేను లాయర్ని. మరొక లాయరు తప్పు చేసినప్పుడు, వృత్తిరీత్యా నేనతన్ని సమర్థించాలి. ఇప్పుడు నేనే ఆ స్థానంలో నిలబడి ఉన్నాను నేరస్తుడుగా," అంటూ భోరుమన్నాడు.

గతుకుమన్నది వైదేహికి. కాని రాబోయే వోటుని తట్టుకోడానికి కావలసిన ధైర్యాన్ని చిక్కబెట్టుకుంది.

"మనోవర్తి నిరాకరించడానికి తగినంత మనోధైర్యం చిక్కబట్టుకోలేకపోతున్నానని అంటుందామె. ఐనా సరే, ఈ కుటుంబ సభ్యురాలుగా కొనసాగాలని అంటోంది. ఇప్పుడు కనుక నువ్వు అమెను చూస్తే ఎంతమాత్రం కోపగించుకోలేవు, తెలుసా . . . ఇప్పుడామె ఒక గృహిణిలాగే ఉంటుంది . . . నెల ప్రారంభమైంది. ఇక ఇప్పుడు నువ్వే ఆమెకు ఆదుకోగలవు, వైదేహి . . . "

ఒక క్షణంలో సంగతేమిటో అంతా అర్థమైపోయింది వైదేహికి. ఐనా తనని తాను అమరిక సంభాళంచుకునేందుకు ప్రయత్నించింది.

తన అంతరంగంలో పెల్లుబుకుతున్న కలవరం ఇముడ్చుకుంటూ, టెక్కులతో కట్టలు తెంచుకొని వస్తూన్న దుఃఖం బట్టబయలు చేసింది.



"నేను క్షమించడం అనే ప్రశ్న ఎక్కడుంది?" అని అడిగి వైదేహి ఒక క్షణం ఆగింది. "అయినదేదో అయింది, మూడో భార్య ప్రసక్తి లేదుకదా?"

వైదేహి నవ్వులో కలత, శోకంతో పాటు మరేం దాచుకొని ఉన్నాయి? ఇక ఈ నూతన కొంగ్రొత్త మాసం ఎలా ఉండబోతుందో?

**********